ఏప్రిల్ చివరి నాటికి సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పూర్తి చేయాలి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

అభివృద్ధి పనులపై అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి, చిత్రంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి

నీలగిరి, మార్చి 29 : పట్టణ శివారులోని శేషమ్మ గూడెం వద్ద నిర్మిస్తున్న సివరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ పనులను ఏప్రిల్ చివరి నాటికి పూర్తి చేయాలని రోడ్లు భవనాలు, సినిమటో గ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్‌తో కలిసి పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ముందుగా ఎన్జీ కళాశాలలో పర్యటించిన మంత్రి అక్కడి సమస్యలను వాకర్స్‌తో అడిగి తెలుసుకున్నారు. అనంతరం చాయా సోమేశ్వరాలయం వెనుక ఉన్న డైసింగ్ కుంట రోడ్డును, అక్కడున్న ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. అనంతరం సీవరేజ్ ట్రీట్‌మెంట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 80 శాతం ఇండ్లు ఎన్టీపీ కనెక్షన్లు కలిగి ఉన్నాయని, మిగతా వాటికి ఇచ్చేందుకు చర్యలు చేపట్టినందున రానున్న 25 రోజుల్లో ఎస్‌టీపీ పనులు పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేశ్, ఆర్డీఓ ఆశోక్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

ఎంజీయూ సందర్శన

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి శనివారం సాయంత్రం మంత్రి వెంకట్‌రెడ్డి ఎంజీయూను పరిశీలించారు. వీసీ చాంబర్‌లో యూనివర్సిటీ అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్ వై.ప్రశాంతి, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ మిర్యాల రమేశ్‌కుమార్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డైరెక్టర్ ఆకుల రవి, సోషల్ సైన్స్ డీన్ కొప్పుల అంజిరెడ్డి, హాస్టల్ డైరెక్టర్ దోమల రమేశ్, స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి హరీశ్‌కుమార్‌తో పాటు వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నూతనంగా ప్రవేశపెట్టే కోర్సులు, వాటి విరాలు, వాటికి కావాల్సిన నిధులు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. యూనివర్సిటీ వీసీ, రిజిస్ట్రార్‌ల తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేసినట్లు అధికారులు తెలిపారు. ఇటీవల ఎంజీయూలో అగ్నికి ఆహుతైన ప్రాంతాలను పరిశీలించారు.

రూ.48 కోట్లతో నకిరేకల్ మున్సిపాలిటీ బడ్జెట్

సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్‌పర్సన్ రజితాశ్రీనివాస్

నకిరేకల్, మార్చి 29 : నకిరేకల్ మున్సిపాలిటీ (2025-26 ఆర్థిక సంవత్సరం) బడ్జెట్‌ను రూ.48 కోట్లుగా శనివారం జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు ఆమోదం తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ చౌగోని రజితాశ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సాధారణ సమావేశంలో దీనిని ప్రవేపెట్టారు. ప్రధానంగా మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులు, వివిధ గ్రాంట్ల ద్వారా వచ్చే నిధులను కలుపుకొని బడ్జెట్‌ను రూపొందించారు. బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించిన అనంతరం ఎమ్మెల్యే వేముల వీరేశం, మున్సిపల్ చైర్‌పర్సన్‌తో పాటు సభ్యులు వివిధ అంశాలపై చర్చించారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ స్థలం, మార్కెట్ స్థలం మున్సిపాలిటీకి ఇవ్వాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ డి. బాలయ్య, వైస్ చైర్మన్ మురారిశెట్టి ఉమారాణి, కౌన్సిలర్లు రాచకొండ శ్రీనివాస్, గాజుల సుకన్య, దైద స్వప్నా రవీందర్, పోతుల రవీందర్, గడ్డం స్వామి, రాచకొండ సునీల్, చౌగోని రాములమ్మ, మట్టిపల్లి కవిత, చౌగోని అఖిల, యాసారపు లక్ష్మి, బానోతు వెంకన్న, కొండ శ్రీను, కందాల భిక్షంరెడ్డి, పన్నాల పావని పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : తాసీల్దార్

గుంటుక గూడెంలో పొరహక్కుల దినం లో భాగంగా సమస్యలు వింటున్న తాసీల్దార్ జంగాల కృష్ణయ్య

నిడమనూరు, మార్చి 29 : దళితులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తాసీల్దార్ జంగాల కృష్ణయ్య అన్నారు. మండలంలోని గుంటుకగూడెం దళిత కాలనీలో శనివారం పొరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితులు రాజ్యాంగ పరమైన హక్కుల వినియోగానికి ఇబ్బందులు ఎదురైతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో గిర్దావర్ దాడి రాజిరెడ్డి, ఏఎస్ఐ రమేశ్, మాజీ సర్పంచ్ గుడిసె శంకయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : మండలంలోని బాజకుంట గ్రామంలో పొరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. తాసీల్దార్ వెంకటేశ్వరరావు బాల్య వివాహాల నిర్మూలన, కుల వివక్షత, ఎస్సీ అట్రాసిటీ నిరోధక చట్టం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై, అంటరానితనంపై అవగాహన కల్పించారు.

ప్రకటన

నా క్లయింట్ పర్వతం హనుమంతు తండ్రి: రామచంద్రం, వయస్సు 46 సం., వృత్తి వ్యవసాయం, నివాసం అక్కాలిగూడెం H/o.గంధమవారిగూడెం గ్రామం, నల్లగొండ మండలం & జిల్లా గారు ఇచ్చు ప్రకటన ఏమనగా! నా ఇంటి ప్లాట్ యొక్క విక్రయ దస్తావేజు నెం.14857/2013, Dated: 11-11-2013, SRO-Nalgonda ద్వారా కొనుగోలు చేసినాను. దాని యొక్క ఒరిజినల్ లింక్ విక్రయ దస్తావేజు నెం.1836/2009, తేది:09.03.2009, 3505/2003, తేదీ. 19-06-2003 & 5203/2007 తేదీ:02-05-2007 SRO-Nalgonda మా ఇంటి నుండి ప్రకాశం బజార్ జీరాక్స్ కొరకుఆటోలో వెళ్ళుచుండగా మార్గమధ్యలో పోయినవి. కావున ఇట్టి విషయము 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో దరఖాస్తు ఇచ్చినాను. సదరు ఆస్తి యొక్క వివరములు ఖాళీ ప్లాట్ నెం.96, సర్వే నెం.432/అ2, విస్తీర్ణం 252.77 చదరపు గజాలు 211.34 చదరపు మీటర్లు, గందంవరిగూడెం గ్రామం, నల్లగొండ మండలం & జిల్లా సదరు ఆస్తి యొక్క హద్దులు ఉత్తరం:ప్లాట్ నెం.97, దక్షిణం: ప్లాట్ నం.95, తూర్పు: 30.00 వైడ్ రోడ్డు, పడమర: ప్లాట్ నం.91 ఎవ్వరికైనను పై దస్తావేజు దొరికినచో నా క్లైంటుకు తిరిగి ఇవ్వగలరు. ఇట్టి విషయంపై ఎవ్వరికైననుఉ ఎటువంటి అభ్యంతరమునచో తగిన ఆదారములతో (7) వారం రోజులలో ఈ క్రింది తెలిపిన అడ్రస్‌లో సంప్రదించగలరు.

సం/- నాంపల్లి చంద్రశేఖర్
న్యాయవాది & నోటరీ
ఇంటి నం.6-2-439/1, శ్రీనగర్ కాలనీ,
నల్లగొండ-508001, తెలంగాణ,
నల్లగొండ సెల్: 9440422393
తేది:29-03-2025

హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా ప్రకాశ్

యర్ర ప్రకాశ్

నీలగిరి, మార్చి 29 : రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడిగా నల్లగొండ పట్టణానికి చెందిన యర్ర ప్రకాశ్ ఎన్నికయ్యారు. శుక్రవారం జరిగిన ఎన్నికల్లో ప్రకాశ్ గెలుపొందారు. పలు క్లిష్టమైన కేసులను తీసుకుని ఎంతో మంది బాధితులకు కోర్టు ద్వారా న్యాయం దక్కేలా తన వాణి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి సభ్యుడిగా గెలుపించిన న్యాయవాదులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE

★ఉగాది ఆఫర్: ప్రీ ప్లాట్ పొందండి. కేవలం 1,000/- రూపాయలతో 6 లక్షల 150 గజాలు ప్లాట్ పొందండి. బుకింగ్ అమౌంట్: 10,000/- EMI 30 నెలలు. Ph: 9392256585 / 7238916456.
NT-330921-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-

Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం

పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777630	పోచంపల్లి : 9182777638

నిధులున్నా.. నిర్మాణంలో నిర్లక్ష్యం

- పూర్తికాని రామడుగు-యాచారం వంతెన
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పునాది పనులతోనే నిలిచిన రామడుగు -యాచారం గ్రామాల మధ్య నిర్మిస్తున్న వంతెన

హాలియా, మార్చి 29 : అనుముల మండలంలోని రామడుగు-యాచారం గ్రామాల మధ్య రూ.30 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన వంతెన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

కల్వర్టు స్థానంలో బ్రిడ్జి

రామడుగు నుంచి యాచారం గ్రామానికి వెళ్లే రోడ్డుకు మధ్యలో గతంలో కల్వర్టు ఉంది. అయితే వర్షాకాలంలో వరద కాల్వ నీటి ఉధృతి అధికంగా ఉన్న సందర్భాల్లో నీరు రోడ్డు పైనుంచి ప్రవహిస్తుండడంతో ఆయా గ్రామాల మధ్య రాకపోకలు సాగించడం ఇబ్బందికరంగా మారింది. దాంతో కల్వర్టు స్థానంలో బ్రిడ్జి నిర్మాణానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.30 లక్షల నిధులు మంజూరు చేసింది. దీనికి సంబంధించిన టెండర్లు ఖరారు చేసిన అనంతరం బ్రిడ్జి నిర్మానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్నికల కోడ్ రావడంతో నిర్మాణ పనులు మొదలు కాలేదు. ఎన్నికల అనంతరం కాంట్రాక్టర్ బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభించి బేస్‌మెంట్ పనులు చేపట్టి వదిలేశాడు. ప్రస్తుత ప్రభుత్వం దీని గురించి పట్టించుకోక పోవడంతో ఏడాది కాలంగా పనులు ముందుకు సాగడం లేదు.

రాకపోకలకు అవస్థలు

వంతెన నిర్మాణ పనులు చేపట్టి ఏడాది దాటినా నేటికీ పూర్తి కాక పోవడంతో ఈ దారిలో వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్రిడ్జి పక్క నుంచి తాత్కాలికంగా మట్టి రోడ్డు ఏర్పాటు చేసినప్పటికీ అది పూర్తిగా గుంతలమయంగా మారడం, నీటి ప్రవాహం అధికమైనప్పుడు రోడ్డు పైనుంచి నీరు రావడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో ఈ రోడ్డుపై వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి నెలకొందని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని వాహనదారులను, ప్రయాణికులు కోరుతున్నారు.

ఆటోలు దెబ్బ తింటున్నాయి

మాది యాచారం గ్రామ పంచాయతీ పరిధిలోని వడ్డెర గూడెం. నేను ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాను. రామడుగు, యాచారం గ్రామాల మధ్య వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. వంతెన వద్ద ఉన్న తాత్కాలిక రోడ్డు గుంతలమయంగా మారడం, రోడ్డుపైన నీరు ప్రవహిస్తుండడంతో ఆటోలు దెబ్బతింటున్నాయి. అధికారులు వంతెన నిర్మాణం త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలి.

-యాసిన్, ఆటో డ్రైవర్, వడ్డెరగూడెం

ఏప్రిల్ 11 నుంచి పాదయాత్ర

కట్టంగూర్, మార్చి 29 : ప్రజాసమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో ఏప్రిల్ 11 నుంచి 14 వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు పార్టీ మండల కార్యదర్శి పెంజర్ల సైదులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో నాలుగు రోజుల పాటు 130 కిలో మీటర్లు మేర వివిధ గ్రామాల్లో పాదయాత్ర సాగుతుందన్నారు. ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలన్నారు. సమావేశంలో నాయకులు చిలుముల రామస్వామి, మురారి మోహన్, గడగోజు రవీంద్రాచారి, కట్ట బక్కయ్య, జాల రమేశ్ పాల్గొన్నారు.

నేడు పంచాంగ శ్రవణం

చిట్యాల, మార్చి29: ఉగాది పండుగను పురస్కరించుకొని ఈ నెల 30న సాయంత్రం 5గంటలకు స్థానిక శివాలయంలో దౌలతాబాదు వాసుదేవశర్మ విశ్వావసు నామ సంవత్సర పంచాంగ శ్రవణ నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు తెలిపారు. పట్టణ ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

నకిరేకల్ : విశ్వావాసు నామ సంవత్సరం పంచాంగాన్ని ఆదివారం సాయంత్రం నకిరేకల్ పట్టణంలోని శివాలయం ఆవరణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ ఉప్పల రమేశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీల పోరు గర్జన

- సంఘం రాష్ట్ర కార్యదర్శి కృష్ణ

మునుగోడు, మార్చి 29 : బీసీ రిజర్వేషన్లు అమలు కోసం ఏప్రిల్ 2న ఢిల్లీలో నిర్వహించనున్న బీసీల పోరు గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి కృష్ణ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని పార్లమెంట్‌లో ఆమోదించాలని డిమాండ్ చేశారు. రిజర్వేషన్లను పోరాడి సాధించుకుంటామని పేర్కొన్నారు.

ఎల్ ఆర్ఎస్ గడువు పెంచాలి : సీపీఎం

రామగిరి, మార్చి 29: ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం ద్వారా 25 శాతం సబ్సిడీ చెల్లింపునకు గడువును ప్రభుత్వం పొడిగించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండీ సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 31తో గడువు ముగుస్తుందని, కానీ ఆన్‌లైన్, సాంకేతిక సమస్యలతో ఫీజులు చెల్లించలేని పరిస్థితి వచ్చిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని గడువు పెంచాలని కోరారు. సమావేశంలో పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, సరోజ, కోట్ల అశోక్‌రెడ్డి, గాదె నరసింహ, అరుణ పాల్గొన్నారు.

ఇంటర్‌లో హెచ్‌సీఈసీ కోర్సు ప్రవేశపెట్టాలని వినతి

రామగిరి, మార్చి 29: మారుతున్న కాలానికి అనుగుణంగా ఇంటర్మీడియేట్‌లో కొత్తగా హెచ్‌సీఈసీ (హిస్టరీ, కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్) కోర్సు ప్రవేశపెట్టాలని కోరుతూ శనివారం ఇంటర్మీడియేట్ స్పాట్‌లో అధ్యాపకులు డీఐఈఓ దస్రూనాయక్‌కు వినతి పత్రం అందించారు. ఈ కోర్సులో చేరిన విద్యార్థులు గ్రూప్స్, ఎస్ఐ, కానిస్టేబుల్, డీఈడీ, బీఎడీతోపాటు పలు పోటీ పరీక్షల్లో రాణించే అవకాశం ఉందని తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో చరిత్ర పరిరక్షణ సమితి నల్లగొండ జిల్లా సభ్యులు సిలివేరు లింగమూర్తి, నరేశ్, జి.శ్రీనివాస్, సైదులు, అధ్యాపకులు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి ఉగాది శుభాకాంక్షలు

నకిరేకల్, మార్చి 29 : విశ్వవసు నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పచ్చడి మాదిరిగా మన జీవితం కూడా తీపి, పులుపు, చేదు, వగరు రుచులతో సమ్మేళితమైందని, ఎన్ని కష్టాలు వచ్చినా కుంగిపోకుండా వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగాలని కోరారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరి సంపదలతో తులతూగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సంప్రదాయబద్ధంగా, ప్రశాంతంగా ఉగాది పండుగను జరుపుకోవాలని కోరారు.

పెండింగ్ ప్రాజెక్టులపై ప్రభుత్వం దృష్టి సారించాలి

- సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి

సమావేశంలో మాట్లాడుతున్న జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ, మార్చి 29: ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఎస్ఎల్‌బీసీ, ఎస్ఆర్ఎస్పీ, డిండి ఎత్తిపోతల పథకం, ఇతర సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించక పోవడంతో పనులు నిలిచిపోయాయన్నారు. వెంటనే ప్రాజెక్టులపై సమీక్షలు నిర్వహించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. నాగార్జునసాగర్ ఎడమకాల్వ పరిధిలోని లిఫ్టులను ప్రాజెక్టు అంతర్భాగంలోకి తీసుకొని ప్రభుత్వమే నిర్వహణ బాధ్యత వహించాలన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేశ్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, శశిధర్‌రెడ్డి, బావండ్ల పాండు, లక్ష్మీనారాయణ, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్

బీసీ పోరుగర్జన పోస్టర్ ఆవిష్కరిస్తున్న లింగంగౌడ్

మిర్యాలగూడ, మార్చి 29: కేంద్రం ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక అమరవీరుల స్తూపం వద్ద 'చలో ఢిల్లీ'కి సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించిన బీసీ బిల్లును యథావిధిగా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి చట్టం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించే బాధ్యత రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడి తీసుకోవాలన్నారు. కేంద్ర ప్రభుత్వంపై బీసీలు ఒత్తిడి పెంచడానికి ఏప్రిల్ 2న నిర్వహిస్తున్న బీసీల పోరుగర్జన కార్యక్రమానికి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బంటు వెంకటేశ్వర్లు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్,

ఎర్రబెల్లి దుర్గయ్య, మాడుగుల శ్రీనివాస్, పీవీ.నాయుడు, సక్క నాగరాజు, దోనేటి శేఖర్, కవిత పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉమా మహేశ్వర్

ఉమా మహేశ్వర్‌యాదవ్‌ను సన్మానిస్తున్న న్యాయవాదులు

చందంపేట(దేవరకొండ), మార్చి 29 : దేవరకొండ బార్ అసోసియేషన్‌ను శనివారం స్థానిక అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉమా మహేశ్వర్‌యాదవ్, ఉపాధ్యక్షుడిగా శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీగా కర్నాటి సురేశ్, సహాయ కార్యదర్శిగా యాదయ్య, స్పోర్ట్స్, కల్చరల్ కార్యదర్శిగా పుష్పలత, కోశాధికారిగా శ్రీకాంత్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా రవికుమార్, సహాయకులుగా కిషన్, చంద్రశేఖర్ వ్యవహరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు గౌరి శంకర్, ఆంజనేయులు, రమా శంకర్, అంజన్, ప్రసాద్, రామకృష్ణ, శౌకత్‌అలీ, శ్రీనివాసులు, రమేశ్, రియాజ్ పాల్గొన్నారు. అనంతరం ఉమా మహేశ్వర్ యాదవ్‌కు ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పుష్పగుచ్ఛం అందించి అభినందించారు.

తాటికల్ పాఠశాలలో బాల కవిసమ్మేళనం

బాల కవులను సన్మానిస్తున్న ఎంఈఓ నాగయ్య, ఉపాధ్యాయులు

నకిరేకల్, మార్చి 29 : ముందస్తు ఉగాది వేడుకల్లో భాగంగా మండలంలోని తాటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం బాల కవిసమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. పదిహేను మంది బాలకవులు చదివిన కవితలు అలరించాయి. అనంతరం బాల కవులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నకిరేకల్ ఎంఈఓ మేక నాగయ్య, యోగా గురువు మాదగాని శంకరయ్య పాల్గొన్నారు.

హాలియాలో..

హాలియా : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముందస్తు ఉగాది వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని తయారు చేసి విద్యార్థులకు అందించారు. దాని ప్రాముఖ్యను ప్రధానోపాధ్యాయుడు గుండా కృష్ణమూర్తి వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాస్టర్ల నిరసన

శాలిగౌరారం, మార్చి 29 : ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి జిల్లా కొవ్వూరులో పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యకు కారకులైన నిందితులను శిక్షించాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల పాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడు బోడ ఇజ్రాయిల్, సభ్యులు గాజుల రమేశ్, కట్టంగూరి లాజర్, అంబేద్కర్, ఆశీర్వాదం, సీమోన్ పాల్గొన్నారు.

అంకిత భావంతో పనిచేస్తేనే ఉద్యోగికి గుర్తింపు

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజు

మతీన్‌ను సన్మానిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి

రామగిరి, మార్చి 29: ఉద్యోగులు అంకిత భావంతో పని చేస్తేనే గుర్తింపు లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. నాగరాజు అన్నారు. నల్లగొండ జిల్లా కోర్టులో సీనియర్ సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ఎంఏ మతీన్, సపోర్ట్‌గా పనిచేస్తున్న సీహెచ్ మల్లేశ్ శనివారం ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా వారిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సన్మానించారు. కార్యక్రమంలో రెండవ అదనపు న్యాయమూర్తి రోజారమణి, నాలుగవ అదనపు న్యాయమూర్తి కవిత, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు తేజో కార్తీక్, బి దీప్తి, న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వీరబాబు పాల్గొన్నారు.

ముస్లింల సంక్షేమానికి పాటుపడిన మాజీ సీఎం కేసీఆర్

- ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పక్కన ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

మిర్యాలగూడ, మార్చి 29: ముస్లింల సంక్షేమానికి మాజీ సీఎం కేసీఆర్ ఎంతో పాటుపడ్డారని ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలోని చిన్న మసీదులో ముస్లింలకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో వారు పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవంతీపురంలో ముస్లింల కోసం ఆరు ఎకరాలు కేటాయించిందని, దాని అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలను కేటాయించిందని చెప్పారు. షాదీఖానా నిర్మాణానికి రూ.2కోట్లు మంజూరు చేసామని, ప్రస్తుతం ఆ నిధులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్